www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 7 సెప్టెంబరు 2024
5
ఏలూరు

జిల్లా కారాగారం సందర్శన

ఏలూరు అర్బన్ : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ స్థానిక జిల్లా కారాగారాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ కారాగారంలో ఖైదీలకు అందిస్తున్న వసతులపైన సమీక్షించినట్లు చెప్పారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, వారికి అందిస్తున్న వైద్య సదుపాయాలను ఖైదీలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న ఉచిత సేవలపై వివరించామని, ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఎల్ఇడిసి ద్వారా ఖైదీలకు మెరుగైన ఉచిత న్యాయ సహాయము అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఎల్ఇడిసి ద్వారా 150 పైగా బెయిల్ అప్లికేషన్ దరఖాస్తులు వచ్చాయని, అవసరమైన వారు ఈ సదుపాయం ఉపయోగించుకోవాలని తెలిపారు.

కమ్యూనిస్టు యోధుడు ఆర్ఎస్‌కు కన్నీటి వీడ్కోలు

కన్నీంటి పర్యంతమౌతున్న కుటుంబ సభ్యులు

స్వగ్రామం చించినాడలో ముగిసిన అంత్యక్రియలు

వేలాదిగా తరలొచ్చిన ఉభయగోదావరి జిల్లాల ప్రజానీకం, నేతలు, కార్యకర్తలు

కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు, మహిళా నేతలు

జోహార్ ఆర్ఎస్ అంటూ హోరెత్తిన నినాదాలు

ప్రజాశక్తి - భీమవరం, యలమంచిలి, ఆచంట

కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్)కు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆర్ఎస్ అంతిమయాత్ర అశ్రునయనాల నడుమ సాగింది. బరువెక్కిన గుండెతో ఉద్యమ యోధుడిని విడిచిపెట్టేందుకు ఉద్యమకారులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉద్యమాలే తన ఊపిరిగా తుదిశ్వాస వరకు పోరాడిన ఆర్ఎస్ ఇక లేరని జీర్ణించుకోలేక తల్లడిల్లారు. 'మీరు లేకున్నా.. మీరు నమ్మిన సిద్ధాంతం కోసం మీ ఆశయ సాధనకు అనుగుణంగా ముందుకు సాగుతాం' అంటూ ప్రతినబూనారు. జోహార్ ఆర్ఎస్ అంటూ నినాదాలతో చించినాడ మార్మోగింది.

సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ఆయన స్వగ్రామం చించినాడలో శుక్రవారం జరిగాయి. ఉభయగోదావరి జిల్లాల ప్రజానీకం, నేతలు, మహిళలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు, సిపిఎం అగ్ర నేతలు, ప్రముఖులు, వ్యాపారులు, వైద్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు వేలాదిగా తరలొచ్చారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వపు కార్యదర్శి పి.మధు, రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, మంతెన సీతారాం, ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆర్ఎస్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షతన జరిగిన సభలో నేతలు మాట్లాడుతూ ఆర్ఎస్‌తో తమకున్న అనుబంధాన్ని, ఉద్యమ విషయాలను గుర్తు చేశారు. అలుపెరగని పోరాట యోధుడు ఆర్ఎస్ మన మధ్య లేకపోవడం బాధాకర విషయమన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం, ఆశయ సాధనకు కృషి చేయడమే ఆర్ఎస్‌కు నిజమైన నివాళి అని చెప్పారు. భౌతికంగా ఆర్ఎస్ లేకపోయినా ఎర్రజెండా ఉన్నంతకాలం ఆయన జ్ఞాపకాలు పదిలంగానే ఉంటాయన్నారు. ప్రజా పునాదిని మరింత బలపరిచి జిల్లాలో ప్రజా ఉద్యమాలను విస్తరింపజేసేలా ఆర్ఎస్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ మృతి పట్ల సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ఫోన్ ద్వారా సందేశం పంపి సంతాపం తెలియజేశారు. ఆర్ఎస్ కుమార్తెలు పొత్తూరి సుశీల, వేగేశ్న భరతమాత, అల్లుళ్లు వెంకటనరసింహారాజు, రామకృష్ణంరాజు, కృష్ణంరాజు, ఆర్ఎస్ సోదరుని కుమారుడు రుద్రరాజు సత్యనారాయణరాజు, మనవళ్లు, మనవరాళ్లు, బంధుమిత్రులు, స్నేహితులు ఆర్ఎస్ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, నరసాపురం మాజీ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాద్‌రాజు, టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సిలు మేకా శేషుబాబు, అంగర రామ్మోహన్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, కె.ధనలక్ష్మి, డి.రమాదేవి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి మోహన్ రంగా, ప్రముఖ వైద్యులు వర్మ, జిల్లా జడ్జి అమర్ ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి పులమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, పి.కిషోర్, ఆర్.లింగరాజు, తెల్లం రామకృష్ణ, జి.రాజు, ఎం.నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, పివి రామకృష్ణ, గుడిపాటి నరసింహారావు, సీనియర్ నాయకులు గుత్తికొండ కృష్ణారావు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా నేతలు జెఎన్‌వి.గోపాలన్, కె.రాజారామ్మోహన్‌రాయ్, పివి.ప్రతాప్, బి.వాసుదేవరావు, చింతకాయల బాబూరావు, జుత్తిగ నరసింహమూర్తి, డి.కళ్యాణి, కవురు పెద్దిరాజు, కేతా గోపాలన్, కర్రి నాగేశ్వరరావు, పి.పూర్ణ, ఎ.అజయకుమారి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, జిల్లా అధ్యక్షులు శర్మ, స్వాతంత్ర సమరయోధులు కేతా సూర్యారావు, ఆచంట మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.విజయ్, ఎం.క్రాంతిబాబు, నేత చిన్నం చిననాగేశ్వరరావు, వ్యకాస జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, కౌలురైతుల సంఘం జిల్లా నేత మామిడిశెట్టి రామాంజనేయులు, ఐలూ నేతలు కామన మునిస్వామి, పి.శ్రీనివాస్, ఐద్వా నేత జయప్రభ, ఎంసిపియుఐ నాయకులు రాంబాబు, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు దండు శివరామరాజు, జనసేన చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.ఈశ్వరయ్య, సిఐటియు నేత ఎం.ఆంజనేయులు, విద్యావేత్త అలుగు ఆనంద శేఖర్, సిపిఎం కోనసీమ జిల్లా కార్యదర్శి కారం వెంకటేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నేతలు జువ్వల రాంబాబు, కాకినాడ జిల్లా కార్యదర్శి రాజశేఖర్, ఏలూరు జిల్లా నేతలు ఎం.జీవరత్నం, ఎ.ఫ్రాన్సిస్, కె.శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, నేత పి.క్రాంతి ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు

ప్రభుత్వ లాంఛనాలతో ఆర్ఎస్ అంత్యక్రియలు..

ఆర్ఎస్ స్వగ్రామం చించినాడలో ఆర్ఎస్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. ఆర్ఎస్ స్వగృహం వద్ద నరసాపురం డిఎస్‌పి ఆధ్వర్యంలో పోలీసులు ఆర్ఎస్ భౌతికకాయం వద్ద గౌరవ వందనం సమర్పించారు. అనంతరం గ్రామంలో అంతిమచయాత్ర నిర్వహించారు. గోదావరి రేవు వద్ద ఉన్న శ్మశానవాటికలో అధికారిక లాంఛనాలతో ఆర్ఎస్ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవసూచకంగా పోలీసులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం ఆర్ఎస్ చితికి నిప్పంటించారు.

ఘనంగా ఆర్ఎస్ అంతిమయాత్ర

ఆర్ఎస్ అంతిమయాత్రలో వేలాదిమంది పాల్గొన్నారు. కమ్యూనిస్టు యోధుడిని కడసారి చూసేందుకు పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలొచ్చారు. అనంతరం హైవే రోడ్డు మీదగా పంచాయతీ సెంటర్, పెదవీధి, చినవీధి, పంచాయతీ రోడ్డు గుండా గోదావరి రేవు వద్ద ఉన్న శ్మశానవాటిక వరకూ యాత్ర సాగింది.



నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర నేత మధు



నివాళులర్పిస్తున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్ఏ ముదునూరి ప్రసాదరాజు



నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు

పేదలకు ఆర్ఎస్ మరణం తీరనిలోటు

శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

పేదలకు ఆర్ఎస్ మరణం తీరని లోటు. ఆయన అకాల మరణం అత్యంత బాధాకరం. పీడిత ప్రజల సమస్యల కోసం పోరాడిన ధన్యజీవి ఆర్ఎస్. పేద ప్రజలకు ఆయన మరణం తీరని లోటు. ఆర్ఎస్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి.

ఆర్ఎస్ మృతి బాధాకరం

నరసాపురం మాజీ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు

ఆర్ఎస్ మృతి అత్యంత బాధాకరం. ఆర్ఎస్‌ది, నాది ఒకే ఊరు. సమస్యలపై కలిసి పని చేసేవారం. ఎన్నికల సందర్భంగా ఆయనతో కలిసి పని చేసే అవకాశం దక్కింది. ఆర్ఎస్ తరచూ ఫోన్ చేసి వివిధ సమస్యలపై మాట్లాడే వారు.

పెద్ద దిక్కు కోల్పోవడం బాధాకరం

మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు

ప్రజల కోసం కష్టపడే వ్యక్తి ఆర్ఎస్, అటువంటి వ్యక్తిని జిల్లా కోల్పోవడం అత్యంత బాధాకరం. ఆయనంటే నాకు ఎంతో గౌరవం. పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తి ఆర్ఎస్. నేను ఇష్టపడే నాయకుల్లో ఆర్ఎస్ ఒకరు. ఏడాది క్రితం ఫోన్ చేసి కలవాలని చెప్పారు. ఆయనకు నేనంటే ఎంత ప్రేమో దాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ప్రజల కోసం కష్టపడేవారు ఏ పార్టీలో ఉన్నా గౌరవించే మనస్తత్వం ఆర్ఎస్‌ది.

ఆర్ఎస్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ఆర్ఎస్‌లాంటి మహాయోధుడిని కోల్పోవడం అత్యంత బాధాకరం. ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఆర్ఎస్ పాత్ర కీలకమన్నారు. పీడిత ప్రజల పక్షాన అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారంలో ఆర్ఎస్ అందించిన సేవలు అమోఘం. మంచి మనిషిని కోల్పోవడం బాధగా ఉన్నప్పటికీ అయినా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ప్రధాన కర్తవ్యంగా సాగుతాం. ఆర్ఎస్‌ను కంటికి రెప్పల అనుక్షణం కాపాడిన కుటుంబ సభ్యులకు సిపిఎం ఏలూరు పశ్చిమగోదావరి జిల్లాల కమిటీల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ముఖ్యంగా ఆర్ఎస్‌కు సేవలందించిన విజయకు ప్రత్యేక ధన్యవాదాలు.

మాస్ లీడర్ ఆర్ఎస్

ఎ.రవి, సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి

ప్రజా ఉద్యమ నేత ఆర్ఎస్ మాస్ లీడర్. గిరిజనుల సమస్యలపై ఆర్ఎస్ చేసిన పోరాటాలు ఎనలేనివి. ఆర్ఎస్ పోరాట పటిమను అందిపుచ్చుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలి.

ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి అరుణ్

ఆర్ఎస్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆర్ఎస్ నాకు చిన్నతనం నుంచి తెలుసు. పోరాట సమయంలో, వివిధ సందర్భాల్లో రాజమండ్రి వచ్చినప్పుడు తరచూ కలిసే వాడిని. గొప్ప పోరాట యోధుడిని కోల్పోవడం బాధాకరం.

ఉద్యమాలను విస్తరించాలి

సిపిఎం కోనసీమ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు

ఆర్ఎస్ స్ఫూర్తితో ఉద్యమాలను విస్తరింపజేయాలి. ఆర్ఎస్ అంటే ఒక చరిత్ర. ఆయన చేసిన పోరాటాలు, ఉద్యమాలను ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన చివరి శ్వాస వరకు బడుగు, బలహీనవర్గాల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారు.

ఆర్ఎస్ స్ఫూర్తితో ముందుకు

రాజశేఖర్, సిపిఎం కాకినాడ జిల్లా కార్యదర్శి

ఉద్యమ బాటలో ఆర్ఎస్ స్ఫూర్తితో ముందుకు సాగాలి. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఆర్ఎస్ అకాల మరణం అత్యంత బాధాకరం. ఆర్ఎస్ నమ్మిన సిద్ధాంతానికి ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలి.

ఆర్ఎస్ అడుగుజాడల్లో నడుస్తాం

ఆర్ఎస్ సోదరుని కుమారుడు సత్యనారాయణరాజు

ఆర్ఎస్ అడుగుజాడల్లో కుటుంబమంతా నడుస్తాం. మళ్లీ ఆర్ఎస్‌లాంటి వ్యక్తి పుట్టరు. ఆయన అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారు. ఆర్ఎస్‌కు నివాళు లర్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మా కుటుంబ తరపున ధన్యవాదాలు.

ఆర్ఎస్ అంతిమయాత్రలో నేతలు, కార్యకర్తలు

జలదిగ్బంధంలో కొల్లేరు లంక గ్రామాలు

ఏలూరు-కైకలూరు రోడ్డుపైకి పోటెత్తిన వరద

నీట మునిగిన చేపల చెరువుల గట్లు

ప్రజాశక్తి - దెందులూరు

వరుస తుపాన్ల ప్రభావం, ఎగువ నుంచి వచ్చి చేరుతున్న వరద నీటితో కొల్లేరు ఉగ్రరూపం దాల్చింది. చిన్నఎడ్లగాడి, పెదఎడ్లగాడి పరిసర ప్రాంతాలతోపాటు ఏలూరు-కైకలూరు రహదారిపైకి వరద నీరు చేరింది. లంక గ్రామాలను వరద చుట్టేసింది. ప్రజల రాకపోకలకు ఆంతరాయం ఏర్పడుతోంది. మరోపక్క మరో అడుగు నీరు పెరిగితే ఊళ్లపై విరుచుకుపడే ప్రమాదం ఉండటంతో లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

కొల్లేరు సరస్సు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. చిన్న ఎడ్లగాడి, పెద ఎడ్లగాడి పరిసర ప్రాంతాలతోపాటు ఏలూరు-కైకలూరు రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఏలూరు-కైకలూరు రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పెనుమాక, ఇంగిలిపాక, నందిగామలంక, కొవ్వాడ లంక, నుచ్చుమిల్లి, మానూరు, కలకుర్రు, మణుగూలూరు గ్రామాలకు వరద పోటెత్తింది. దీంతో కొల్లేరువాసులు భయం గుప్పెట్లో బిక్కుబిక్కుమంటున్నారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు కొల్లేరులోకి వెళ్లే ప్రయత్నం చేయొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

పెరుగుతున్న నీటి మట్టం

సాధారణ రోజుల్లో కొల్లేరులో సగటున రెండు మీటర్ల నీటిమట్టం ఉంటుంది. శుక్రవారం ఉదయానికి ఇది 3.30 మీటర్లకు చేరింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల పరిధిలో బుడమేరు, రామిలేరు, తమ్మిలేరు తదితర వందకుపైగా మురుగు కాలువల ద్వారా కొల్లేరులోకి వరద నీరు చేరుతోంది. 2020 అక్టోబరులో కొల్లేరు ఉగ్రరూపం దాల్చి సమీప గ్రామాలను ముంచెత్తింది. అప్పట్లో గరిష్ట నీటిమట్టం 3.50 మీటర్లుగా నమోదైంది. అంటే నీటిమట్టం ఇంకో 50 సెంటీ మీటర్లు (అరమీటరు) పెరిగితే తీర గ్రామాలు ముంపులో చిక్కుకున్నట్లే. మరోపక్క కొల్లేరులోకి నీరు వేగంగా లాగకపోవడంతో దానిలో కలిసే మురుగుకాలువలన్నీ బిగదన్నుతున్నాయి. ప్రస్తుతం చినకాపవరం, ఆలకోడు, తుమ్మకోడు తదితర కాలువల్లో నీరు పలుచోట్ల గట్లు తాకుతూ ప్రవహిస్తోంది.

కొల్లేరు పెదఎడ్లగాడి వంతెనపై వరద నీరు

20 రోజులు నీళ్లలోనే

2020 అక్టోబరులో గత వందేళ్లలో ఎన్నడూ లేనిస్థాయి ముంపును కొల్లేరు తీర ప్రాంత మండలాల ప్రజలు, రైతులు చూశారు. అప్పట్లో ఆకివీడు, నిడమర్రు, కైకలూరు, ఏలూరు తదితర మండలాల పరిధిలో అనేక గ్రామాల్లో నివాసాలు, వరిచేలు నీట మునిగాయి. ఆకివీడు మండల పరిధిలో సుమారు 20 రోజులపాటు ముంపు నీరు నిలిచిపోయింది. వరిచేలు పూర్తిగా కుళ్లిపోయాయి. రూ.కోట్లలో నష్టం వాటిల్లింది.

ఉప్పుటేరే ఏకైక మార్గం

కొల్లేరులో వరద నీరు పశ్చిమ-ఏలూరు జిల్లాల సరిహద్దుల మీదుగా ఉన్న ఉప్పుటేరు ద్వారానే సముద్రంలోకి చేరుతుంది. ఈ కాలువ కొన్నేళ్లుగా ఆక్రమణల బారిన పడటంతోపాటు గుర్రపుడెక్క, కిక్కిస, పూడిక తొలగింపు పనులు చేయకపోవడంతో ప్రవాహ సామర్థ్యం కోల్పోయింది. ప్రస్తుతం అనేక చోట్ల ఇరువైపులా గట్లు వెంబడి కిక్కిస దట్టంగా పెరిగి ప్రవాహ వేగానికి అవరోధంగా మారింది. ఉప్పుటేరులో సాధారణ రోజుల్లో మూడు అడుగుల నీటిమట్టం ఉంటుంది. బుధవారం సాయంత్రానికి ఇది ఐదు అడుగులకు పెరిగింది. కొల్లేరు, ఇతర మురుగు కాలువల నుంచి వస్తున్న వరదతో ఉప్పుటేరులో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముంపు సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టామని మురుగు పారుదల శాఖ ఎఇ వెంకటేశ్వరరావు తెలిపారు.

గుర్రపుడెక్క తొలగింపు

చిన్న ఎడ్లగాడి, పెద్దఎడ్లగాడి ప్రాంతంలో గుర్రపుడెక్క మేట వేయడంతో దెందులూరు ఎంఎల్ఎ ప్రభాకర్, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ పరిశీలించి పొక్లెయిన్‌తో గుర్రపుడెక్కను తొలగించే పనులు చేపట్టారు. అయినా అక్కడక్కడా నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది.

మండవల్లి: కొల్లేటి నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లోని ముంపు నీరు బుడమేరు, తమ్మిలేరు, రామిలేరు, మున్నేరు గుండా భారీస్థాయిలో కొల్లేరులో చేరుతుంది. దీంతో కొల్లేటి నీటిమట్టం శుక్రవారం నాటికి 3.3 మీటర్లకు చేరింది. ఇప్పటివరకు కొల్లేరు పరివాహక ప్రాంతాల గ్రామాల రహదారులను ముంచెత్తిన వరద నీరు శుక్రవారం గ్రామాలను చుట్టుముట్టింది. సుమారు 18 గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. ఇదిలాఉంటే ఏలూరు-కైకలూరు ప్రధాన రహదారిపై రెండు అడుగుల మేర ప్రవహించిన నీరు శుక్రవారం ఉదయానికి పెరిగి నాలుగు అడుగుల మేరపైబడి ప్రవహిస్తోంది. దీంతో చినఎడ్లగాడి వంతెన దగ్గర నుండి మణుగూరు వరకు సుమారు కిలోమీటర్ మేర రహదారిపై నీరు ఉధృతంగా ప్రవహిస్తూ వణుకు పుట్టిస్తోంది. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు రాకపోకలు నిలిపివేసినట్లు ఇన్‌ఛార్జి తహశీల్దార్ గోపాల్ తెలిపారు.

ముంపు గ్రామాలకు నిత్యావసర సరుకులు

ఇన్‌ఛార్జి తహశీల్దార్ గోపాల్

ముంపు గ్రామాల్లోని ప్రజలను ఆదుకునే విధంగా జిల్లా అధికారులు అన్నివిధాలా చర్యలు చేపట్టారు. ముంపు గ్రామాల్లో నిత్యావసర సరుకుల పంపిణీకి సిద్ధం చేశాం. ఎటువంటి ప్రమాదం సంభవించినా తక్షణ సహాయక చర్యల కోసం కార్యాలయానికి సమాచారం అందించాలి.

టిడిపి వద్దంది.. జనసేన రమ్మంది..!

జనసేనలోకి జెడ్‌పి ఛైర్‌పర్సన్ పద్మశ్రీ దంపతులు

వైసిపికి రాజీనామా

రెండు, మూడురోజుల్లో జనసేనలో చేరనున్నట్లు వెల్లడి

టిడిపి, జనసేన బంధానికి బీటలు వారేనా?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ గంటా పద్మశ్రీ, ఆమె భర్త ప్రసాద్ వైసిపిని వీడి జనసేనలోకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రెండు, మూడు రోజుల్లో జనసేనలో చేరనున్నట్లు వారే స్వయంగా వెల్లడించిన పరిస్థితి నెలకొంది. ముందుగా టిడిపిలోకి చేరాలని ప్రయత్నించగా టిడిపి దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. టిడిపిలోకి వెళ్లేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించకపోవడంతో కూటమిలో ఉన్న జనసేనలో చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. టిడిపి వద్దంటే...పొత్తులో ఉన్న మరో పార్టీ జనసేన చేర్చుకోవడం జనాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పదవిని కాపాడుకునేందుకు జెడ్‌పి ఛైర్‌పర్సన్ దంపతులు పార్టీ మారుతున్నట్లు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైసిపి ప్రభుత్వ హయాంలో 2021 మార్చిలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగాయి. 48 జెడ్‌పి స్థానాలకుగాను 46 చోట్ల వైసిపి అభ్యర్థులే గెలుపొందారు. దీంతో జెడ్‌పి ఛైర్మన్ పదవి బిసిలకు కేటాయించడంతో యలమంచిలి మండలం జెడ్‌పిటిసిగా గెలుపొందిన కవురు శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. అనంతరం 2023 మార్చిలో జరిగిన స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో కవురు శ్రీనివాస్‌కు పార్టీ ఎంఎల్‌సి టిక్కెట్ ఇవ్వడంతో గెలుపొందారు. దీంతో జెడ్‌పి ఛైర్మన్ పదవికి ఆయన రాజీనామా చేశారు. జెడ్‌పి ఛైర్మన్ ఎంపికపై వైసిపి డైలమాలో పడింది. మూడు నెలల తర్వాత జూన్‌లో జెడ్‌పి ఛైర్మన్‌గా పెదపాడు జెడ్‌పిటిసిగా ఉన్న గంటా పద్మశ్రీని ఎంపిక చేసింది. 2023 నుంచి పద్మశ్రీ జెడ్‌పి ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మే 13న జరిగిన సాధారణ ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయంపాలైంది. టిడిపి కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో వైసిపి స్థానిక ప్రజాప్రతి నిధులు డైలమాలో పడ్డారు. ఇప్పటికే ఏలూరు మేయర్ దంపతులతోపాటు, పెద్దఎత్తున కార్పొరేటర్లు టిడిపిలో చేరి షేక్ నూర్జహాన్ తన మేయర్ పదవిని కాపా డుకున్నారు. బుద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు వంటి వైసిపి నాయకులు టిడిపిలో చేరిపోయారు. ఏలూరు ఎంఎల్ఎ ఆళ్లనాని, వైసిపి పదవులకు, పార్టీ సభ్యత్వానికి సైతం రాజీనామా చేసే శారు. దాదాపు రెండేళ్ల పదవికాలం ఉండటంతో ఛైర్మన్ పదవిని కాపాడుకు నేందుకు ఛైర్‌పర్సన్ పద్మశ్రీ, భర్త ప్రసాద్ పార్టీ మారేం దుకు ఎప్పటినుంచో ఆలోచన చేస్తున్నట్లు చెబుతు న్నారు. చింతమనేని ప్రభాకర్ అడ్డుపడటంతో వారి ప్రణాళికలు పారలేదని తెలుస్తోంది. పదవి కాపాడుకో వాలంటే కూటమిలో ఉన్న జనసేనలో చేరితే బాగుం టుందని భావించి చేరినట్లు అభిప్రాయం వ్యక్తమ వుతోంది. పద్మశ్రీ జెడ్‌పి ఛైర్మన్‌గా కొనసాగేందుకు టిడిపి నాయకులు ఒప్పుకుంటారా అన్న అనుమా నాలు నెలకొన్నాయి. ఒకవేళ ఆమెను ఛైర్మన్ పదవి నుంచి తొలగించాలని చూస్తే టిడిపి, జనసేన మధ్య విబేధాలు వచ్చే పరిస్థితి ఉంటుందా అన్న చర్చ జిల్లా రాజకీ యా ల్లో నెలకొంది. ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది

నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు మంతెన సీతారాం, బలరాం

నివాళులర్పిస్తున్న ఎ.రవి, కిషోర్, కేతా సూర్యారావు

నివాళులర్పిస్తున్న తెల్లం రామకృష్ణ, నాగమణి, సుభాషిణి

నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్సి మేకా శేషుబాబు, మాజీ ఎంఎల్ఎ రాజగోపాల్

కన్నీటిపర్యంతమవుతున్న మహిళా నేతలు అజయకుమారి, పూర్ణ

గీతాలాలపిస్తున్న ప్రజా నాట్యమండలి కళాకారులు

నివాళులర్పిస్తున్న ఆర్ఎస్ కుటుంబసభ్యులు

నివాళులర్పిస్తున్న కేతా సూర్యారావు, వాసు, బాబూరావు

నివాళులర్పిస్తున్న నరసాపురం డిఎస్పి మురళీకృష్ణ

నివాళులర్పిస్తున్న ప్రముఖులు

భోరున విలపిస్తున్న కుటుంబసభ్యులు

నివాళులర్పిస్తున్న కె.ధనలక్ష్మి, వి.ఉమామహేశ్వరరావు

నివాళులర్పిస్తున్న వ్యకాస రాష్ట్ర నేతలు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, కవురు పెద్దిరాజు

చితికి నిప్పంటిస్తున్న మంతెన సీతారాం

ఆర్ఎస్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజా ఉద్యమకారుడు, ఆదర్శ కమ్యూనిస్టు, నిస్వార్థపరుడు, అమరజీవి రుద్రరాజు సత్యనారాయణ రాజు (ఆర్ఎస్) మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అమరజీవి ఆర్ఎస్ ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో దిట్ట అని కొనియాడారు. తన యావత్తు జీవితాన్ని శ్రమజీవులకు అంకితం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు అని అన్నారు. పార్టీలో ఓల్డ్ టైమర్ వ్యవస్థను బలోపేతంగా నడిపిన నిస్వార్థజీవి అని, సిపిఐ(ఎం)లో వారి శిష్యునిగా, సహచరునిగా పని చేసినందుకు గర్వపడుతున్నానని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో వారి అమరత్వం ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ప్రతిఒక్కరూ వారి అడుగు జాడలో నడవాలని కోరారు. నేను పార్టీ ఓల్డ్ టైమర్‌గా పనిచేసిన సమయంలో వారు తన కుటుంబ సభ్యుల వల్ల చూపిన వాత్సల్యం మరువలేనిదన్నారు. ఆర్ఎస్ మృతి పట్ల ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ తరపున తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ, పార్టీ నాయకత్వానికి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

ఆర్ఎస్ మృతి బాధాకరం

ఆర్ఎస్ మరణం తీవ్ర మనస్తాపం కలిగించిందని డివివిఎస్ వర్మ -మనోరమ పేర్కొన్నారు. ఆయన జీవితం రైతుల, కార్మికుల, వ్యవసాయ కూలీల ఉద్యమాల సమ్మేళనమన్నారు. ఒకే వ్యక్తి బహుముఖ ఉద్యమాలకు ప్రతినిధి కావడం అరుదని కొనియాడారు. అలాంటి వారి అనుభవాలు నేటి తరానికి అందుబాటులో లేకపోవడం తీరని లోటన్నారు.

అడవుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - టి.నరసాపురం

అడవులను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని బంజారా బజరంగీ భేరి సంఘం మండల నాయకులు భుక్యా బిగనాధం అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కృష్ణాపురం అడవుల్లో నాలుగో విడత విత్తనాలు చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులను పరిరక్షించుకునే ఉద్యమంలో భాగంగా పలు రకాల విత్తనాలు చల్లే కార్యక్రమం చేపట్టామన్నారు. అడవులు భూగోళాన్ని, సర్వ జీవ రాశులను కాపాడుతున్న ప్రాణనాడులన్నారు. అడవులు ఫల, పుష్ప వృక్షాలతో దట్టంగా ఉంటే పక్షులకు, జంతువులకు సురక్షితమైన నివాస స్థానం ఉండటంతో పాటు వాటికి ఆహారం లభించడం వల్ల పంట పొలాల పైకి, గ్రామాల పైకి దాడులు చేయవని జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్ అన్నారు. కృష్ణాపురం అడవుల్లో లక్ష విత్తనాలు చల్లే వరకు దశల వారీగా చేపట్టి అంతరించిపోతున్న అడవులకు తిరిగి పూర్వవైభవం తీసుకురావడానికి బంజారా బజరంగీ భేరి సంఘం కృషి చేస్తుందని సంఘ కోశాధికారి ధరావత్ రవి నాయక్ అన్నారు.

పలుచోట్ల పౌష్టికాహార మహోత్సవం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

పౌష్టికాహారం మహోత్సవంలో భాగంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు ఏడు రకాలపై కార్యక్రమాలను నిర్వహించనున్నారు. దానిలో భాగంగా శుక్రవారం ద్వారకానగర్‌లోని కోడ్ 196 అంగన్వాడీ కేంద్రంలో ఐదేళ్ల లోపు పిల్లల బరువు, ఎత్తు తీసి వారి పోషణ స్థాయిని గుర్తించి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లల్లో లోప పోషణ ఎనీమియాను నివారించవచ్చని సిడిపిఒ పద్మావతి చెప్పారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా పోషకాహార పంపిణీ నిర్వహించారు.

చాట్రాయి :మండలంలోని కృష్ణారావుపాలెం గ్రామంలో అంగన్వాడీ పోషణ మాసోత్సవాలు శుక్రవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా కృష్ణారావుపాలెం ఎంపిటిసి సభ్యులు చింత గుంట్ల వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు మంచి పోషకాహారం తీసుకోవాలని, తద్వారా హెచ్‌బి పెరిగి రక్త హీనత తగ్గుతుందని తెలిపారు. తల్లులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీకి పంపించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న ప్రీ స్కూల్ కిట్స్ పిల్లలకు చాలా బాగా ఉపయోగపడుతున్నాయన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు.

మట్టి వినాయక విగ్రహాలు అందజేత

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పర్యావరణ పరిరక్షణ కోసం ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త ఫణిబాబు సూచనల మేరకు పార్టీ కార్యాలయం వద్ద నూజివీడు టౌన్ నాయకులు తోట వెంకట్రావు, బొబ్బిలి శ్రీకాంత్ కలిసి 200 మట్టి వినాయక విగ్రహాలను అందించారు.

ఉంగుటూరు :మండలంలోని ఉప్పాకపాడులో ఉపాధ్యాయులు అల్లు శ్రీను, పి.శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణానికి హాని కలగకుండా విద్యార్థులచేత మట్టి గణపతులు తయారు విధానాన్ని స్మార్ట్ టివి ద్వారా చూపించి వారికి నేర్పారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా మట్టి గణపతులు చేశారు.

మండవల్లి :వినాయక చవితి పురస్కరించుకుని చాపరాల నాగేశ్వరరావు, సజ్జ సురేష్‌బాబు ఆర్థికసాయంతో భైరవపట్నంలో సుమారు 50 విగ్రహాలను ఉత్సవ కమిటీ సభ్యులకు శుక్రవారం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా భైరవపట్నం గ్రామ ప్రముఖులు చాపరాల దుర్గాప్రసాద్ మాట్లాడారు.

నేరాలు - ఘోరాలు

విద్యుదాఘాతంతో మహిళ మృతి

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని సిహెచ్.పోతేపల్లిలో పామాయిల్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న ఇంట్లో హోటల్ నిర్వహిస్తూ నివాసం ఉంటున్న నిట్టా మరియమ్మ (58) విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. ఎస్ఐ సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు మహిళ ఇంట్లో ఫ్రిడ్జ్ ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

జిల్లాలో వరద పరిస్థితులపై సిఎం ఆరా

టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో సమీక్ష

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో కొల్లేరు, గోదావరి వరద ప్రభావ తాజా పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వివరించారు. శుక్రవారం జిల్లాలో వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎగువ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో బుడమేరు తదితరాల నుంచి వచ్చిన వరదనీరు కొల్లేరులో కలుస్తుందని, దీంతో కొల్లేరు ప్రాంతంలో వరద చోటు చేసుకుంటుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో గోదావరి వరద తగ్గుముఖం పడుతుందని, సహాయ పునరావాస కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం పూర్తిగా నిమగ్నమైందని వివరించారు. బుడమేరు మూలంగా కొల్లేరులో ప్రభావం చూపుతున్న వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపధిక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెలీకాప్టర్‌లో ఏరియల్ సర్వే చేసి కొల్లేరు చుట్టూ ఉన్న గ్రామాల స్థితిని పరిశీలించారు.

ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

కొల్లేరులోకి బుడమేరు వరద నీటి ప్రవాహం నేపథ్యంలో అందుకు సంబంధించిన స్థితిగతులపై శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఇరిగేషన్, వ్యవసాయశాఖ అధికారులతో కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమీక్షించారు. బుడమేరు వరద ప్రభావంతో కొల్లేరులోకి నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున, అందుకు సంబంధించిన తీసుకోవాల్సిన చర్యలపై, సమీక్షించారు. బుడమేరు ఏయే ప్రాంతాల ద్వారా ప్రవహించి కొల్లేరు సరస్సులో కలుస్తుందో మ్యాప్ ద్వారా పరిశీలించి అవసరమైన ఆదేశాలను సంబంధిత అధికారులకు జారీ చేశారు. డ్రోన్ ద్వారా ఇందుకు సంబంధించిన స్థితిగతులను చిత్రీకరించాలని సూచించారు.

పెదపాడు మండలం రాళ్లపల్లివారిపాలెం గ్రామంలోకి వరద ప్రభావంతో మోకాలు లోతు నీరు చేరడంతో మండల అధికార యంత్రాంగం అప్రమత్తమై స్థానికులను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. శుక్రవారం సాయంత్రం పెదవేగి సిఐ నబీ, పెదపాడు ఎస్ఐ కె.శుభశేకర్, తహశీల్దార్ ఎన్‌విడివి.ప్రసాద్, ఎంపిడిఒ తేజరతన్ లు గ్రామంలో పర్యటించారు. ఈ మేరకు లోతట్టు ప్రాం తాల్లో ఉన్న స్థానికులను పునరావాస కేంద్రాలకు తరలించారు.

ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేయకపోతే ఆందోళన

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ ముస్తఫాఅలీ, రవికుమార్

ఏలూరు అర్బన్ :విద్యాశాఖ చేపట్టిన పని సర్దుబాటులో దూర ప్రాంతం వెళ్లిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు సరి చేయకపోతే భవిష్యత్తులో ఆందోళన చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ముస్తఫా అలీ, రవికుమార్ రుద్రాక్షి కోరారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి అందుబాటులో లేకపోవడంతో ఎడి-1కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రవికుమార్, ముస్తఫా మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో డివిజన్ స్థాయి పని సర్దుబాటులో అనేకమంది ఉపాధ్యాయులు మూడు, నాలుగు మండలాలు దాటి, 50 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్ల వరకు సర్దుబాటు చేశారని, విద్యా సంవత్సరం మధ్యలో ఈ సర్దుబాట్ల వల్ల ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. అనారోగ్య పరిస్థితులు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు కలిగిన ఉపాధ్యాయులు, చిన్నపిల్లలు ఉన్న ఉపాధ్యాయులు భర్త లేక, భార్య అనారోగ్య పరిస్థితిలో ఉన్న ఉపాధ్యాయులు, ప్రయాణ సౌకర్యం సరిగా లేని మారుమూల ప్రాంతాలకు సర్దుబాటు అయిన ఉపాధ్యాయులు, ప్రత్యేకించి మహిళా ఉపాధ్యాయులు అనేక ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. అసంబద్ధ పని సర్దుబాటులను సవరించి దూర ప్రాంతం వెళ్లిన ఉపాధ్యాయులకు అదే మండలంలో సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాలకు సిద్ధమవుతామని చెప్పారు.

వరద బాధితులకు నిత్యావసరాలు, ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కలిదిండి

విజయవాడ వరద బాధితుల సహాయార్థం స్థానిక శశి హైస్కూల్ అధినేత జివి.సత్యనారాయణరాజు రూ.60 వేల చెక్కును ఏలూరు కలెక్టర్‌కు అందేలా తహశీల్దార్ ఎల్‌విఎస్.రామకృష్ణకు అందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం తమ వంతు సాయం అందించడంలో పాలు పంచుకున్నారన్నారు. శశి హైస్కూల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

చాట్రాయి :విజయవాడ వరద బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు మండలంలోని చనుబండ గ్రామం శ్రీ కోదండరామ ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు 120 కేజీల బియ్యం, 20 కేజీల కందిపప్పును మంత్రి పార్థసారథి కార్యాలయంలో శుక్రవారం అందించారు.

చింతలపూడి :విజయవాడ వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు చింతలపూడి ఎంఎల్ఎ రోషన్‌కుమార్ అన్నారు. దాతల సహకారం మరువలేనిదన్నారు.

భీమడోలు :విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని భీమడోలు తహశీల్దార్ బి.రమాదేవి తెలిపారు. గుండుగొలను కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ మావులేటి మధుసూదనరాజు ఫౌండేషన్ రెండు వేల మంది వరద బాధితులకు పంపిణీ చేసేందుకు కూరగాయలు, టెట్రా ప్యాక్ పాలు, పండ్లు, రొట్టెలతో పాటు వాటర్ బాటిల్స్‌ను సిద్ధం చేశారు. ఫౌండేషన్ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వీటిని విజయవాడకు పంపేందుకు సన్నాహాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహశీల్దార్ విజయవాడ తీసుకెళుతున్న వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

ఏలూరు సిటీ :విజయవాడ వరద బాధితుల కోసం మేము సైతం అంటూ చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. వరద బాధితులకు ఉపయోగపడే విలువైన వస్తువులను అందించారు. చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ ఉభయ తెలుగు రాష్ట్రాల రీజనల్ మేనేజర్ నీలి ఫణిందర్ ఆధ్వర్యంలో హౌసింగ్ పీడీ ఎ.శ్రీనివాసరావు సూచనల మేరకు ఫౌండేషన్ ఇన్‌ఛార్జి ఎస్‌కె.గౌస్య, వాలంటీర్లు వసుంధర, లావణ్య, మంగ వేణి, లతశ్రీ తదితరులు కలిసి కలెక్టర్ వెట్రిసెల్వికి శుక్రవారం కలెక్టరేట్‌లో బెడ్ షీట్లు, శానిటరీ పాడ్స్ అందించారు. చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ సేవలను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అభినందించారు.

నూజివీడు టౌన్ : నూజివీడు పట్టణంలో నెహ్రూపేటకు చెందిన టిడిపి నాయకులు బి.ఇళయరాజా, రమేష్, పెర అనుజ్, దర్శి రాజా, రామకూరి జీవన్, మునునూరు గోపీకృష్ణ ఆధ్వర్యంలో 150 మందికి సరిపడ నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు. ఒక్కొక్క కిట్‌లో ఐదు కేజీల బియ్యం, ఒక కేజి పంచదార, ఒక కేజి ఉల్లిపాయలు, ఒక కేజి సేమ్యా, ఒక కేజి వంట నూనె కలిపి ఒక ప్యాకెట్లో పెట్టి 150 మందికి వరద బాధితులకు పంపిణీ చేశారు.

దెందులూరు : వరదలో చిక్కుకున్న విజయవాడ ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలకు దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల ఆధ్వర్యంలో 600పైగా దుప్పట్లు, టవల్లు, చీరలు, లుంగీలు, సబ్బులు, షాంపూలు అందిస్తున్నట్లు కరస్పాండెంట్, సెక్రటరీ ఫాదర్ జి.మోజస్ తెలిపారు. దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఛైర్మన్ మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర ఆదేశానుసారంగా దంత కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ ఫాదర్ జి.మోజెస్ ఆధ్వర్యంలో ఏలూరు పీఠం వికార్ జనరల్ ఫాదర్ పి.బాల సారథ్యంలో శుక్రవారం పంపిణీ చేశారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

ఏలూరు :విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆగిరిపల్లి మండలం అడవినెక్కలంలోని కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్యం వారి ఉద్యోగుల తరపున రూ.రెండు లక్షల చెక్కును, ఉంగుటూరు మండలం చేబ్రోలులో ఉన్న సోరింగ్ స్పిరిట్స్ ప్రయివేట్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్యం రూ.50 వేల చెక్కును సిఎం సహాయ నిధికి శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జెసి ధాత్రిరెడ్డిని కలిసి అందించారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.ఆదిశేషు, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్.త్రినాథరావు, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎ.శ్రీనివాస్ సమక్షంలో అందించారు.

నగరంలో ఎకో ఫ్రెండ్లీ

ఏలూరు అర్బన్ :డివైఎఫ్ఐ, హేలాపురి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎకో ఫ్రెండ్లీ గణేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం కోటదిబ్బ ఏలూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డివైఎఫ్ఐ, హేలాపురి చిల్డ్రన్ క్లబ్‌ల ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడుతూ వినాయక చవితిని ఆనందంగా జరుపుకోవాలని తెలియజేస్తూ ఎకో ఫ్రెండ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల ఆకృతులు కలిగిన గణేష్ ప్రతిమలను తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి వినాయక చవితి అనేది ఒక గొప్ప అవకాశంగా మారాలని, ఆ పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఎన్.ఫణింద్ర విద్యార్థులకు తెలిపారు. డివైఎఫ్ఐ ఏలూరు నగర నాయకుడు పాశల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను వాడి పండుగ ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్కూలు పిల్లలతో మట్టితో వినాయకుడు, వివిధ ఆకృతులను తయారుచేసి ప్రదర్శింపజేశారు.

ముంపు ప్రజలను ఆదుకోవాలి : ఎంఎల్‌సి జయమంగళ

ప్రజాశక్తి - మండవల్లి

ముంపు బారిన పడిన గ్రామాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని వైసిపి ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కొల్లేరులో రెగ్యులేటర్ నిర్మించాలన్నారు. ఏలూరు - కైకలూరు ప్రధాన రహదారిపై వరద నీటి ప్రవాహాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు బారిన పడిన గ్రామాలను ఆదుకునే విధంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, ముంపు పెరిగితే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వైసిపి ఎంఎల్‌సిగా వరద బాధితులను ఆదుకునే విధంగా తన వంతు సహాయంగా నెల జీతాన్ని వితరణగా అందిస్తున్నట్లు చెప్పారు. మత్స్యశాఖ మంత్రి కొల్లు రవీంద్ర చేతులమీదుగా సిఎం చంద్రబాబు సహాయనిధికి అందిస్తున్నానని తెలిపారు.

మట్టి విగ్రహాలనే వినియోగించాలి

భీమడోలు :పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారుచేసిన విగ్రహాలను వినియోగించాలని అన్నేవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ కోరారు. ఈ మేరకు విద్యార్థులను చైతన్య పరిచేందుకు పాఠశాల ఆవరణలో మట్టి విగ్రహాల తయారీపై వర్క్‌షాపును శుక్రవారం నిర్వహించారు. ట్రైనర్‌గా పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయురాలు దుర్గాప్రసాదిని వ్యవహరించారు. సుమారు 20 మంది విద్యార్థులు దీనిలో పాల్గొని మట్టి విగ్రహాలను తయారు చేశారు.

ప్రభుత్వ సెలవుల్లో తరగతులు నిర్వహించరాదు

ఏలూరు అర్బన్ : ప్రభుత్వ సెలవుల్లో తరగతులు నిర్వహించరాదని, వాతావరణం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, స్వీయ పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని ప్రభుత్వ ఉమ్మడి పరీక్షల కార్య నిర్వహణ డైరెక్టర్ ప్రతాపరెడ్డి చెప్పారు. ఆయన శుక్రవారం ఏలూరు విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఆయనను కలిసి సమస్యలపై చర్చించారు. అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎంబిఎస్.శర్మ, నూజివీడు నాయకులు జి.మోహన్‌రావు, ఏలూరు జిల్లా సెక్రటరీ ప్రసాద్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ పదో తరగతి హిందీ, సోషల్ సిలబస్ చాలా ఎక్కువగా ఉందని, గత సంవత్సరం హిందీలో 70 ప్రశ్నలు ఉంటే ఇప్పుడు కొత్త సిలబస్‌లో 160 ఉన్నాయన్నారు. సోషల్ నాలుగు పుస్తకాలు ఉన్నాయని, సిలబస్ చాలా ఎక్కువ అని, దాని గురించి యు డైస్‌లో స్టూడెంట్స్‌ను డ్రాప్ బాక్స్‌లో పెట్టకుండా స్కూల్ మేనేజ్‌మెంట్‌కు అవకాశం ఇవ్వమని కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పరీక్షల నిర్వహణ విషయమై ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తప్పని సరిగా పరీక్షలు నిర్వహించాలని, ఆన్‌లైన్‌లో మార్క్స్ నమోదు చేయాలని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కైకరం విద్యార్థులు

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు బ్రాహ్మణగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల ఐదో తేదీన నిర్వహించారు. ఆ ఎంపికలో కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో బాలుర విభాగంలో వి.నాగసాయిపవన్‌కుమార్ (పదో తరగతి), బాలికల విభాగంలో గాలంకి లావణ్య (పదో తరగతి) ఎంపికై రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయులు జి.ప్రసాదరావు చెప్పారు. ఈ నెల 13వ తేదీ నుంచి కాకినాడ జిల్లా అన్నవరంలో జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులకు శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు నాగ సుధా, పాపయమ్మలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ ఛైర్మన్ వైస్ ఛైర్మన్, సభ్యులు అభినందించారు.

విద్యార్థులకు పుస్తకాలు

ప్రజాశక్తి - చింతలపూడి

విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసిస్తే భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, యండపల్లి సర్పంచి యాడ్ల మోహన్ అన్నారు. మండలంలోని యండపల్లి ఎంపియుపి స్కూల్‌లో దీపర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బాగా చదువుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిబాబు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

ప్రజాశక్తి - చింతలపూడి

రోజురోజుకు పెరుగుతున్న, పెట్టుబడులు ఖర్చులు, మార్పు చెందుతున్న వాతావరణంలో పరిస్థితుల దృష్ట్యా రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఎడిఎ లలిత సుధ తెలిపారు. మండలంలోని రాఘవపురంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మీనా కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మండలంలో నూగొండపల్లి, చిన్నాగిరిపల్లి, తోటపల్లి, సగ్గూరు, కొమ్మూరు గ్రామాల వద్ద చెరువులకు గండ్లు పడి రోడ్ల పైకి ప్రమాదకర వరద వస్తున్న కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమదాలు జరగకుండా ముందస్తుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నూజివీడు రూరల్ సిఐ కె.రామకృష్ణ తెలిపారు. మండలంలో పలు ప్రాంతాలను ఎఆర్ డిఎస్‌పి శ్రీహరిరావుతో కలిసి ఆయన పరిశీలించారు.

పాఠశాలను పరిశీలించిన ఎస్ఎంసి ఛైర్మన్

ప్రజాశక్తి - ముసునూరు

ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్ఎంసి ఛైర్మన్ నక్క యోహాను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజన కార్యవర్గానికి తగు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దుక్కిపాటి దీప్తి, స్థానిక నాయకులు కొండేటి బాబి, కృష్ణ, దేవరపల్లి రవితేజ, కొడవలి శివ, కలపాల రాము పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 44-45/General/2024-25, Dated. 06-09-2024

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Providing Tiffin and Food Packets for Vijayawada Flood Effected areas Distribution in Municipal Corporation, Eluru."** Total No. of works is **2** with an amount of Rs. **80.00** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 07-09-2024. Last date of receipt of tenders is 10-09-2024. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU